## అదే అలసత్వం.. అదే విచారణ..

- మారని భోజనం నాణ్యత
- వీర్నపల్లి కేజీబీవీలో ఘటన
- 'నమస్తే' కథనానికి స్పందన
- టాస్క్‌ఫోర్స్ కమిటీ విచారణ

వీర్నపల్లి, ఫిబ్రవరి 21: బడుగు, బలహీలన వర్గాలకు ఆరోగ్యకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యనందించేందుకు ఉద్దేశించిన కస్తూర్బా గాంధీ పాఠశాలలో నాణ్యమైన భోజనం అందక విద్యార్థులు అల్లాడుతున్నారు. దీనిపై సమాచారం అందుకున్న ఎంఆర్‌వో మారుతి రెడ్డి కేజీబీవీని గురువారం సందర్శించారు. ఉడికీ ఉడకని అన్నం, కుల్లిన కూరగాయలను చూసి భోజన నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేయగా 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితం అయిన విశయం పాఠకులకు విధితమే.. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు.. జీసీడీవో పద్మజ, ముగ్గురు సభ్యులతో కూడిన టాస్క్‌పోర్స్ కమిటీ శుక్రవారం కేజీబీవీని సందర్శించారు. విలేకరులెవ్వరినీ అనుమతించకుండా తలుపులు మూసేసి గుట్టుగా విచారణ చేపట్టారు. గతంలో పలుమార్లు ఇవే ఘటనలు జరినప్పుడు అధికారులను వేడుకున్న ఉదంతాలు జరిగినా తూతూ మంత్రంగా విచారణ చేసి, తిరిగి పాఠశాలలో భోజనం నాణ్యతను పట్టించుకున్న పాపాన పోలేదని విద్యార్థుల తల్లి దండ్రు లు ఆరోపించారు. ఈ సారైనా భోజనం లో నాణ్యత పాటిస్తారా ఇది కూడా గతం లో జరిగిన విచారణలాంటిదేనా అని వి ద్యార్థుల తల్లిదండ్రులు పెదవి విరుస్తున్నారు. తరచూ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై చర్యలెందుకు తీసుకోవ డం లేదని వీరిని కాపాడడం వెనక మతలబు ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Kasthuri Ashok, S/o. Lasmaiah, Aged 44 Yrs, Occ: Business, R/o. 10-129/4, Kishandaspet, Yellareddypet, Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The Open place, total Area: 139.15 Sq.Yds, in Sy.No. 175B/1/1/2/1/1/1/1, situated at near H.No. 10-184A/6 of Bus stand Area/Saddimaddulawada of Yellareddypet proper & mandal, Rajanna Sircilla Dist.

**Bounded by:**
North: Open place of Ande Balaiah
South: Open place of Mohammad Rafiq
East: 21' Road
West: 21' Road

Sd/- **R. Jagadishwer Rao,** Advocate
Nizamabad. Cell No: 98480 94409.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Yarapu Swapna, W/o. Babu, Aged 34 Yrs, Occ: Business, R/o. 4-51/8, Namapur V/o Mustabad M/o Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The Tins House with open place bearing GP Door No. 5-37A61, Area: 552 sq.yds (Tins plinth: 576 Sq.fts) situated at Namapur v/o Mustabad M/o Rajanna Sircilla Dist.

**Bounded by:**
North: Open place of Yarapu Sharabandu
South: CC Road & Anganwadi School
East: Open place of Chakradar Reddy
West: Open place of Yarapu Babu

Sd/- **R. Jagadishwer Rao,** Advocate
Nizamabad. Cell No: 98480 94409.

నమస్తే తెలంగాణ CLASSIFIED

**CHANGE OF NAME**

★ I Meer Mahammed Ali, S/o Syed Ismail, Born on 13/Aug/1975, residing at 2-7-467, Mukarampura, Karimnagar, Telangana-505001, have changed my name to Meer Mahamood Ali bearing passport no J2827924.

NTK-00000

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

### తల్లిదండ్రులు పిల్లలను గమనించాలి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 21: తల్లి దండ్రులు తమ పిల్లలను తరచూ గమనిస్తూ ఉండాలని హెడ్ కానిస్టేబుల్ పాషా సూచించారు. శుక్రవారం గొల్లపల్లి, ఎల్లారెడ్డిపేట కూడళ్లలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పలువురికి అవగాహన కల్పించారు. యువత ఎక్కువ భాగం తల్లిదండ్రులంటే భయం లేని కారణంగానే చెడిపోయే ప్రమాదముందన్నారు. కానిస్టేబుళ్లు కమలేశ్, ప్రశాంత్, సాయివిహార్ తదితరులున్నారు.

### గుడుంబా స్థావరాలపై దాడులు

వీర్నపల్లి, ఫిబ్రవరి 21 : మండలంలోని మద్దిమల్ల, రంగంపేటలో ఎక్సైజ్ సిబ్బంది శుక్రవారం దాడులు నిర్వహించినట్లు ఆ శాఖ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ దాడుల్లో 5 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశామని పేర్కొన్నారు. గుడుంబా తయారీ అనుమానితులను వీర్నపల్లి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. నాటుసారా ముడి సరుకులు అమ్మినా, రవాణా చేసిన తమకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ ఎస్‌ఐ శైలజ, హెడ్‌కానిస్టేబుల్ సర్దార్, సిబ్బంది రాజు, మల్లేశ్, కిశోర్, వర్మ, రాకేశ్, సుమాన్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ హయాంలోనే వస్త్ర పరిశ్రమకు మహర్దశ

- నేతన్నల సంక్షేమం కోసం బతుకమ్మ చీరల ఆర్డర్లు
- టీపీటీడీసీ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్
- విమర్శలు కాదు ఉపాధి చూపాలని కాంగ్రెస్ నేతలకు హితవు



మాట్లాడుతున్న టీపీటీడీసీ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జిందం చక్రపాణి, ఆకునూరి శంకరయ్య

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 21: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ హయంలోనే వస్త్ర పరిశ్రమకు మహర్దశ ఏర్పడిందని టీపీటీడీసీ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్ గుర్తు చేశారు. బతుకమ్మ చీరల తయారీ ఆర్డర్లతో నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని, నేత కార్మికులకు ఉపాధి చూపేలా కృషిచేయాలని ప్రవీణ్ హితవుపలికారు. ఈ మేరకు సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిరిసిల్లలో నేత కార్మికుల ఆత్మహత్యలు ఆపే ప్రయత్నంలో భాగంగానే నాడు సీఎం హోదాలో కేసీఆర్ నేతకార్మికులతో స్వయంగా చర్చలు జరిపారని, నెలకు ₹15వేలు అందేలా బతుకమ్మ ఆర్డర్లతో ఉపాధి చూపారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ₹3312కోట్లు బతుకమ్మ చీరల తయారీ ఆర్డర్లు అందించారని చెప్పారు. కాంగ్రెస్ నేతలు మాట్లాడితే గత ప్రభుత్వం ₹270కోట్లు బకాయి పెట్టిందని అంటున్నారని, ప్రభుత్వం అనేది నిరంతర వ్యవస్థ అని అధికారంలో ఉన్న ప్రభుత్వం నిధులు మంజూరు చేయాల్సి ఉంటుందని తెలుసుకోవాలని సూచించారు. కోటి60లక్షల మీటర్లకు సంబంధించిన డబ్బులు ఇప్పటికీ ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయో చెప్పాలని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం తొలి బడ్జెట్‌లోనే వస్త్ర పరిశ్రమకు ₹1200కోట్ల ఆర్డర్లు ఇచ్చిందని, నేతన్న బీమా ద్వారా ₹5లక్షల బీమా సౌకర్యం కల్పించిందని, కార్మికులకు 10శాతం యారన్ సబ్సిడీ సైతం అందించిందని చెప్పారు. పింజర, డాబి ఏర్పాటు చేసుకున్న కార్మికులకు ₹19.50కోట్లు ఇచ్చామని, జియో ట్యాగింగ్‌లో పనిచేస్తున్న కార్మికుల కుటుంబాలకు ₹3వేల ఉపాధి కల్పించామన్నారు. 2004లో ఏర్పాటు చేసిన సిరిసిల్లలోని టెక్స్‌టైల్ పార్కులో కనీస మౌలిక వసతులు లేకపోతే కేటీఆర్ వచ్చాక అత్యాధునిక సౌకర్యాలు కల్పించామన్నారు. వర్కర్ టూ ఓనర్ పథకం కోసం 50షెడ్లు ఏర్పాటు చేశామని, లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి కేటాయిస్తే 3వేల మందికి ఉపాధి కల్పించినవారవుతారన్నారు. అప్పారెల్ పార్కులో ప్రారంభించిన గ్రీన్ నీడిల్ సంస్థ ద్వారా 500 మందికి ఉపాధి కల్పించామన్నారు. స్పింటెక్స్ కంపెనీ ప్రారంభానికి చొరవ తీసుకుంటే 2వేల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ.. వస్త్ర పరిశ్రమ ఐక్యవేదిక పేరిట దామోదర్ చేసిన ఆరోపణలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ కండువాలు వేసుకుని విమర్శలు చేస్తే స్వీకరించే వారిమని, కానీ, ఐక్యవేదిక పేరిట విమర్శలు చేయడం సరికాదని సూచించారు. గత ప్రభుత్వం ₹500కోట్లు బకాయిలు ఉన్నాయంటూ వస్తున్న వార్తలను తాను ఖండించినట్టు తెలిపారు. పాత బకాయిలు విడుదల చేయాలని పట్టణాధ్యక్షుడి హోదాలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశానని పేర్కొన్నారు. వ్యక్తిగతంగా బ్యాంకు ఖాతా వివరాలు మీడియాకు వెల్లడించడం సరైందికాదన్నారు. వ్యక్తిగతంగా తాను మాట్లాడడం మొదలుపెడితే నీ చరిత్ర అందరికీ తెలుస్తుందన్నారు. మీరు చేసిన ఆరోపణలపై గాంధీ, అంబేద్కర్ చౌరస్తాలో ఎక్కడైనా సరే బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. విప్ ఆది శ్రీనివాస్‌ను కొంతమంది తప్పుదోవ పట్టిస్తున్నారని, మున్సిపల్‌లో తమ పాలనలో అవినీతి జరిగిందని చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపులో అక్రమాలు జరిగాయనడంలో వాస్తవంలేదన్నారు. ల్యాప్‌టాప్ ద్వారా అందరి సమక్షంలోనే డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించామన్నారు. చేయని పనులకు నిధులు తీసుకున్నట్టు మాపై చేసిన ఆరోపణలకు కలెక్టరేట్‌లోగాని, మున్సిపాలిటీలోగాని ఎక్కడైనా బహిరంగ చర్చకు వస్తామన్నారు. బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పనికిరాని ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా లబ్ధిపొందిన దామోదర్ గురించి సిరిసిల్ల ప్రజలందరికీ తెలుసునన్నారు. అధికారం మారగానే ఆయనకు మతిభ్రమించినట్టుందని విమర్శించారు. అసత్యపు ఆరోపణలు అంటూ తమ నాయకుల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. నేత కార్మికుల పక్షాన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని జిందం చక్రపాణి ప్రభుత్వాన్ని అడిగితే ఆయనపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికీ ఆర్డర్లు లేక నేత కార్మికులంతా కూలీ పనికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ చీరల ఆర్డర్లు ఎప్పుడిస్తారో చెప్పాలన్నారు. వ్యక్తిగత విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. త్వరలోనే మీ చరిత్ర మొత్తం బయటపెడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జిల్లా గ్రంథాలయ మాజి చైర్మన్ ఆకునూరి శంకరయ్య, కుంబాల మల్లారెడ్డి, పడిగెల రాజు, పోచవేని ఎల్లయ్యయాదవ్, దార్ల సందీప్, అన్నారం శ్రీనివాస్, గడ్డం భాస్కర్, తుమ్మ రాజు, సబ్బని హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ రంగంలోని కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

వేములవాడ, ఫిబ్రవరి 21 : నిర్మాణ రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ రంగ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ ఇవ్వాలని కొత్తగూడెం సీపీఐ నాయకుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరా వు అన్నారు. వేములవాడ పట్టణంలోని శుక్రవారం ఏఐటీయూసీ అనుబంధ భవ న నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవన నిర్మాణం రంగంలో అనేక మంది కార్మికులు పని చేస్తున్నారని అన్నారు. రూ.10 లక్షలు దాటిన నిర్మాణానికి ఒక శాతం సెస్ కార్మికుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం వసూలు చేసి ఖర్చు చేయాల్సి ఉంటుందని తెలిపారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో భవన నిర్మాణం రంగం కార్మికులకు కూడా పెన్షన్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు ఇస్తున్న పెన్షన్ మాదిరిగా కార్మికులకు కూడా ఇవ్వాల్సిందని ఆయన డిమాండ్ చేశారు. పార్టీ జాతీయ కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్‌కుమార్, నాయకులు గుంటి వేణు, రాములు పాల్గొన్నారు.

## పరీక్షల ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి : కలెక్టర్

కలెక్టరేట్, ఫిబ్రవరి 21 : జిల్లాలో ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై శుక్రవారం సంబంధిత అధికారులతో కలెక్టరేల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం.. నిర్వహించేందుకు కట్టుదిటమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రశ్న పత్రాలను నిల్వ చేయడానికి పోలిస్‌స్టేషన్‌లో ఏర్పాట్లు చేయాలని, ప్రశ్న పత్రాలకు పోలీసు శాఖ ద్వారా బందోబస్తు కల్పించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డీవోలు రాజేశ్వర్, రాధాబాయి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీనివాస్, డీఎంహెచ్‌వో రజిత, పోలీసు, విద్యా శాఖ, ఫైర్, ఆర్టీసీ పోస్టల్, సెస్, ట్రాన్స్‌పోర్ట్ అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

కలెక్టరేట్, ఫిబ్రవరి 21 : పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై 24 జిల్లాల కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. వీసీలో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఈనెల 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా, వెబ్ కాస్టింగ్ ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు ఆర్‌వీ రాధాబాయి, రాజేశ్వర్, డీఆర్డీవో శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్‌కుమార్, డీడబ్ల్యూవో లక్ష్మీరాజం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడ్డ యువకుడు

**కాపాడిన ఫైర్ సిబ్బంది**



యువకుడిని బయటకు తీస్తున్న ఫైర్ సిబ్బంది

కలెక్టరేట్, ఫిబ్రవరి 21: ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడిన ఓ యువకుడిని అగ్నిమాపక కేంద్రం సిబ్బంది కాపాడినట్లు స్టేషన్‌ఫైర్ ఆఫీసర్ నరేందర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి ఆయన వివరాలను వెల్లడించారు. సిరిసిల్ల పట్టణంలోని గణేశ్‌నగర్ సమీపంలోని 18 గజాల వ్యవసాయ బావిలో అదే ప్రాంతానికి చెందిన జీ వెంకటేశ్ (21) ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. విషయం తెలిసిన ఫైర్ సిబ్బంది ఎస్‌ఎఫ్‌వో నరేందర్ తన ఫైర్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని, రెస్క్యూ పద్ధతి ఉపయోగించి ప్రాణాలతో కాపాడారు. అగ్నిమాపక కేంద్రం అధికారులకు, సిబ్బందికి శ్రీనివాస్ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఎల్‌ఎఫ్ మహిపాల్, డీవోపీ కే అనిల్‌కుమార్, ఎఫ్‌ఎంలు నాగరాజు, జీ రాహుల్, శివకుమార్, శశిధర్ పాల్గొన్నారు.

## వజ్రోత్సవ వేడుకలకు హన్మాజీపేట పాఠశాల సిద్ధం

- 75 వసంతాలు పూర్తి చేసుకున్నస్కూల్
- సినారె లాంటి ప్రముఖులు చదివిన పాఠశాల
- నేడు, రేపు వేడుకలు
- హాజరుకానున్న ప్రముఖులు



హన్మాజీపేట పాఠశాల

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 21 : ఎంతో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాల్లో ఉంచి, మంచి విద్యను అందించిన పాఠశాల 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పూర్వ విద్యార్థులంతా వజ్రోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారు. సినారె లాంటి ప్రముఖులు చదువుకున్న పాఠశాల ఇప్పుడు 75 సంవత్సరాలు పూర్తి చేసుకొని వజ్రోత్సవ కార్యక్రమానికి సిద్ధమైయింది. 1949లో వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేటలో జడ్పీహెచ్ పాఠశాల ప్రారంభమైయింది. వేములవాడ మండలంతో పాటు కోనరావుపేట, చందుర్తి, వేములవాడ నుంచి ఎంతో మంది ఈ పాఠశాలలో చదువుకొని బయటకు వెళ్లి ఉన్నత స్థానంలో నిలిచారు. మొదటలో జడ్పీహెచ్ పాఠశాలకు భవనం లేకపోవడంతో పాఠశాల ప్రారంభానికి ఓ పద్మశాలీ ఇంట్లో పాఠశాలను ప్రారంభించారు. తదనంతరం జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, మాజీ రాజ్యసభ స భ్యుడు డాక్టర్ సీ నారాయణరెడ్డి గ్రామంలో పాఠశాల ఏర్పాటుకు దాదాపు మూడు ఎకరాల స్థలాన్ని అందజేశారు. ప్రస్తుతం సినారే ఇచ్చిన భూమిలోనే పాఠశాలలు నడుస్తున్నాయి. కాలం గడిచిన క్రమంలో ఈ సంవత్సరం పాఠశాల వజ్రోత్సవ వేడుకలు జరుపుకోవాలని హన్మాజీపేట పాఠశాలలో చదివిన పూర్వవిద్యార్థులంతా కలిసి పాఠశాల వజ్రోత్సవ వేడుకలు జరుపుకోవాలని సిద్ధమయ్యారు. దీనికి నేల రోజుల నుంచి తీవ్రంగా కృషి చేసి, పూర్వవిద్యార్థుల డాటను సేకరించి ఫోన్ ద్వారా, వాట్సాప్, సోషల్‌మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు.

**రెండు రోజుల పాటు వజ్రోత్సవ వేడుకలు**

హన్మాజీపేట పాఠశాల వజ్రోత్సవ వేడుకలు రెండు రోజుల పాటు నిర్వహించేందుకు సమాయత్తం అయ్యారు. ఈ నెల 22, 23 తేదీల్లో జరుపులాని దీనికి పూర్వ విద్యార్థులు హాజరుకావాలని సమచారం అందించారు. శని, ఆది వారల్లో జరిగే వజ్రోత్సవ వేడుకల్లో వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

## భగీరథ నీటికి మురుగు ముప్పు

- బావిలో చనిపోయిన చేపలు
- అదే నీరు భగీరథ ట్యాంకులోకి
- బొప్పాపూర్ రైతుల ఆరోపణ



బావిలో చనిపోయిన చేపలు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 21 : వేసవి దాహర్తిని తీర్చేందుకు, వినియోగావసరాల కోసం ఆ బావినీరే ఊరుకు పెద్ద దిక్కు కానీ, దాన్ని పట్టించుకునే వారు కరువయ్యారని బొప్పాపూర్ గ్రామస్తులు ఆరోపించారు. వివరాల్లోకి వెళ్తే.. బొప్పాపూర్ గ్రామస్తులు తాగు నీటి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద 1.50 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంకు ఉండగా, అందులోకి జక్కుల చెరువులో నిర్మించిన గాజుల బావి నుంచి మోటర్లు పెట్టి ట్యాంకులో నింపుతున్నారు. కాగా, బావిలో ఉన్న చేపలు చనిపోయి ఉండగా చనిపోయిన చేపలు తొలగించకుండా అవే నీటిని ట్యాంకులోకి నింపుతున్నారని ఆరోపించారు. దీనిపై ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ సంతోష్‌ను వివరణ కోరగా బావిని శుభ్రం చేయిస్తామన్నారు.

## సీజ్ చేయించింది.. తెరిపించింది వాళ్లే

- ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాశ్
- మిల్క్ చిల్లింగ్ యూనిట్ మూసివేతపై విమర్శ

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 21 : అగ్రహారంలోని పాల శీతలీకరణ కేంద్రాన్ని మూయించింది. సానుభూతి కోసం తెరిపించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాశ్ మండిపడ్డారు. శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనాలోచితంగా, కక్షాపూరితంగా అగ్రహారం మిల్క్ చిల్లింగ్ యూనిట్‌ను మూసివేయగా గ్రామగ్రామానా పాడి రైతులు నిరసనకు దిగిన నేపథ్యంలో బేంబేలెత్తిన కాంగ్రెస్ నాయకులు గురువారం రాత్రి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో తెరిపించారని గుర్తుజేశారు. ఎంత చేసినా ప్రభుత్వం రైతుకు అనుకూలమైన విధానాలు అనుసరించడం లేదని రైతులు ఇప్పటికే గుర్తించారన్నారు. చిత్తశుద్ధి ఉంటే రైతులందరికీ రైతుబంధు వేయాలని రైతు అనుకూల విధానాలు అవలంబించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎడ్ల సందీప్, నాయకులు మీసం రాజం, అజ్మీరా తిరుపతినాయక్, నర్సింలు, మందాటి రాము, పవన్ తదితరులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు నిప్పంటుకొని గృహిణి మృతి

ముస్తాబాద్ ఫిబ్రవరి 21 : కూతురు పెళ్లి కోసం గృహ పరిసరాల్లో పేరుకపోయిన చెత్తను కాలుస్తుండగా, ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి మహిళ కొంగు అంటుకొని మృతి చెందిన ఘటన మండలంలోని ఆవునూర్‌లో విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని ఆవునూరు గ్రామానికి చెందిన చిన్ని అంజవ్వ (50) భర్త బాల్‌రెడ్డి దంపతులకు ఇద్దరు కూతుర్లు భాగ్యమ్మ, భవాని ఉన్నారు. పెద్ద కూతురు భాగ్యమ్మ వివాహం మార్చి 2న ఉన్నందున చిన్ని అంజవ్వ శుక్రవా రం ఉదయం ఇంటి పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేసి, చెత్తను పెట్రోల్ పోసి, తగలబెట్టే క్రమంలో ప్రమాదవశాత్తు చీరెకు నిప్పంటుకొని తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం సిరిసిల్ల ఏరియా దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వై ద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యు లు తెలిపారు. బాల్‌రెడ్డి పెండ్లి పత్రికలు పంచేందుకు వేరే ప్రాంతం వెళ్లాడు. ఈ ఘటనతో కుటుంబ స భ్యు లు రోధనలు గ్రామస్తులను కన్నీరు పెట్టించాయి. సంతోషంగా పెళ్లి బా జాలు మోగే ఇంట్లో చావు డప్పు జరుగడంతో గ్రామంలో విషాధాన్ని నింపింది.

## చర్చలు విఫలం.. మార్చురీలో శవం

- రెండు రోజులుగా దవాఖానలోనే యువతి మృతదేహం
- ఫిర్యాదు చేయని బాధిత కుటుంబ సభ్యులు
- పోలీసుల పహారాలో రామన్నపల్లె



బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సీఐ వెంకటేశ్వర్లు

కోనరావుపేట, ఫిబ్రవరి 21 : వివాహిత ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా, మృతుదేహం మార్చురీకే పరిమితమైంది. మృతికి కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబసభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. పోలీసులు న్యాయం చేస్తామని చెప్పినా వినకుండా.. ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. దీంతో రెండు రోజుల నుంచి మృతుదేహం మార్చురీలో ఉండగా, గ్రామంలోనే పోలీసులు పహారా నిర్వహిస్తున్నారు. ఈ ఘటన మండలంలోని బావుసాయిపేట గ్రామపరిధిలో రామన్నపల్లెలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామంలోని గంగిరెద్దుల కాలనీకి చెందిన బత్తుల రేణుక-మల్లయ్య దంపతులు వేములవాడ రూరల్ మండలంలోని నాంపెల్లి గ్రామానికి ఉపాధి కోసం వెళ్లారు. అయితే నెల రోజుల క్రితం మల్లయ్య తన బైక్‌పై రాత్రి సమయంలో ఇంటికి వెళ్తున్న క్రమంలో గ్రామంలోని ప్రధాన రోడ్డు పక్కన అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. అలాగే గురువారం ఉదయం రేణుక నాంపెల్లి గ్రామంలో ఇంటి వద్దనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ రెండు ఘటనలకు సంబంధించి రామన్నపల్లెకు చెందిన అంజయ్యనే కారణామంటూ, పోలీసులకు తెలియకుండానే బైక్‌పై రేణుక మృతుదేహాన్ని కుటుంబ సభ్యులు రామన్నపల్లెకు తీసుకెళ్లి, అంజయ్య ఇంటి ఎదుట శవాన్ని ఉంచి కుటుంబ సభ్యు లు, బంధువులు ఆందోళనకు దిగారు. అంతేకాకుండా అంజయ్య ఇంటి పైకప్పుతో పాటు తన సోదరుడి ఇంటిని కూడా ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు రామన్నపల్లెకు చేరుకున్నారు. తమకు న్యాయం చేయాలంటూ రేణుక, మల్లయ్య మృతికి కారణం అంజయ్యనే అంటూ ఆందోళనకు దిగారు. పోలీసులు న్యాయం చేస్తామని చెప్పినా వినకుండా పోలీసులతో వాగ్వాదానికి దిగడంతో జిల్లా పోలీసు బలగాలను దింపారు. పోలీసుల పహారా మధ్య శవాన్ని వేములవాడలోని మార్చ్యూరీకి గురువారం తరలించారు.

**చర్చలు విఫలం.. ఆగని అందోళన..**

మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పినా బాధిత కుటుంబ సభ్యులు వినిపించుకోవడం లేదు. మృతులకు బాధ్యులైన వారిని తమ ముందు ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే అందోళన ఆపేది లేదని వారు మొండి పట్టు పట్టుకుని కూర్చున్నారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు, కుల స్తులతో రాజీ కుదిర్చేందుకు ప్రయత్నించినా వారి నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో చర్చలు విఫలమయ్యాయి. దీంతో పోలీసులంతా గ్రామంలోనే రాత్రి, పగళ్లు పహారా కాస్తున్నారు.

## లింగన్నపేట పాఠశాలలో బాలకవి సమ్మేళనం

గంభీరావుపేట, ఫిబ్రవరి 21 : మండలంలోని లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మాతృభాషా తెలుగు గొప్పతనాన్ని తెలిపేలా విద్యార్థులతో బాల కవి సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఆటవెలది పద్యాలు, వచన కవితలతో అలరింపజేశారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య

ముస్తాబాద్, ఫిబ్రవరి 21: మండలంలోని ఆవునూర్‌లో రామగిరి సునీత (40) ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. సునీత-నగేశ్ దంపతులు కొన్నేళ్లుగా ఆవునూర్‌లో హోటల్ నడుపుతున్నారు. కాగా, శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. వారికి కూతురు, కుమారుడు ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నీటిని విడుదల చేయాలి

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 21 : మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు ఏఈకి శు క్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, మండలంలోని అన్నపూర్ణ ప్రాజెక్టు నుంచి రేపాక మీదుగా బెజ్జంకి మండలంలోని కళ్లెపెల్లి చెరువుకు నీరు విడుదల చేశారన్నారు. డీ5 కెనాలు ద్వా రా సబ్ కెనాలు ఏర్పాటు చేసి ఆరె పల్లి గ్రామ రైతులకు సాగు నీరు ఇవ్వాలని అధికారులను వేడుకుంటు న్నామన్నారు. గత ప్రభుత్వం అన్ని గ్రామాలకు సాగు నీరు అందించిందన్నారు. అదే విధంగా ఈ ప్రభుత్వం కూడా తాత్కాలిక ఏర్పాట్లను చేసి, సాగు నీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పవన్ రెడ్డి, మోహన్ రావు, భూం రెడ్డి, చంద్రా రెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

### విద్యార్థులను ప్రత్యేక తరగతులతో వేధిస్తున్నారు

వేములవాడ, ఫిబ్రవరి 21 : ర్యాంకులు, జీపీఏల కోసం ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులను ప్రత్యేక తరగతుల పేరుతో వేధిస్తున్నాయని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం పోతు అనిల్‌కుమార్ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, వేములవాడ పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు ర్యాంకులు, జీపీఏల కోసం విద్యార్థుల మీద ఒత్తిడి చేసి, మానసికంగా వేధిస్తున్నారన్నారు. వేధింపులకు గురిచేస్తున్న పాఠశాలల యజమానులు తక్షణమే సరిచేసుకోవాలని, లేదంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కొన్ని పాఠశాలల్లో కనీస మౌలిక సవతులు లేవని వాటిపై విద్యాశాఖ అధికారులు దృష్టి సారించాలన్నారు.

### ఘనంగా అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవాలు

రుద్రంగి, ఫిబ్రవరి 21: మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శుక్రవారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు తెలుగు భాషపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు మాట్లాడుతూ, తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఎలిగేటి నరేశ్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, నీరజ, రజిత, శిరీష, స్నేహ, విద్యార్థులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు అభినందనలు

కోనరావుపేట, ఫిబ్రవరి 21: హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ లాంగ్ జంప్‌లో మండలంలోని నిజామాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రిషిత్, విక్కీ హర్ష ప్రతిభ చూపి బహుతులతో పాటు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. వీరిని శుక్రవారం హెచ్‌ఎం షాబొద్దీన్ అభినందించారు.

### సఖ్యతతో పనిచేయాలి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 21: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సఖ్యత, సమన్వయంతో పనిచేయాలని సీడీపీవో ఉమారాణి ఆయాలకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో ఆయాల విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆయాలు సమయపాలన పాటించి చిన్నారులను శ్రద్ధతో చూసుకోవాలని సూచించారు. అలాగే ఆయాల ఉద్యోగోన్నతి, బదిలీ నిబంధనలను వివరించారు. ఇక్కడ సూపర్‌వైజర్లు గుమ్మడి కళావతి, ఎన్ సంతోషి ఉన్నారు.

### దేశ భాషలందు తెలుగులెస్స

చందుర్తి, ఫిబ్రవరి 21 : దేశభాషలందు తెలుగు లెస్సా అని ప్రధా నోపాధ్యాయుడు ఎస్ జలెందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాతృభాషను ప్రేమిస్తూ ఇతర భాషలను గౌరవించి అభివృద్ధి పథంలో నడవాలని సూచించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే మాతృభాషపై గౌరవం పెంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు అనిత, శ్రీధర్ పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 21 : మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలోని మోడల్ స్కూల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు జూనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ గంగాధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బాలికల విభాగంలో వైష్ణవి, శ్రీనిజా, నిత్య, బాలుర విభాగంలో రాంచరణ్ ఎంపికయ్యారని తెలిపారు. ఈ నెల 16న మండలంలోని గాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించి, జిల్లా స్థాయికి పోటీలో ఉత్తమ ప్రతిభ చూపి, జిల్లా స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 20 నుంచి 23 వరకు జరుగుతున్న రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని పేర్కొన్నారు. విద్యార్థులను పీఈటీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.